


SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 24 జూలై 2024









SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
బుధవారం, 24 జూలై 2024





# అమరావతి, పోలవరంపై కేంద్రం మాట నిలబెట్టుకుంది



*** కేంద్ర బడ్జెట్ ను మనస్పూర్తిగా స్వాగతిస్తున్నాం**
*** బడ్జెట్లో రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయం**
*** శ్రీ పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు పడ్డాయి**
*** జనసేన శాసనసభ పక్షం తరపున కేంద్రానికి కృతజ్ఞతలు**
*** అసెంబ్లీ మీడియా పాయింట్ లో కేంద్ర బడ్జెట్ పై స్పందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి  నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడాన్ని జనసేన పార్టీ మనస్పూర్తిగా స్వాగతిస్తుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15వేల కోట్లు కేటాయించడం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్రం ప్రకటించడంపై జనసేన పార్టీ శాసనసభ పక్షం తరపున కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏదైతే ఆశించి 2020లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకున్నారో ఆ దిశగా అడుగులు పడటం శుభసూచకమన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా పాయింట్ లో విలేకర్లతో మాట్లాడారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు, ఎమ్మెల్సీ శ్రీ పి. హరిప్రసాద్ గారు, ఎమ్మెల్యేలు శ్రీ పంతం నానాజీ గారు, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు, శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారు, శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... “రాష్ట్రం అభివృద్ధి చెందాలి... ప్రజలకు మేలు జరగాలి... మన ప్రాంతానికి పెట్టుబడులు రావాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2020 జనవరిలో బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. ఆ రోజు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కేంద్ర నాయకత్వాన్ని కోరింది ఒక్కటే. ‘వైసీపీ అరాచకాలు పెరిగిపోయాయి... స్వలాభం కోసం వాళ్లు అనుసరించే విధానాల వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది, అమరావతి రైతులు రోడ్డున పడ్డారు. దయచేసి పట్టించుకోండి’ అని ఆ రోజు కోరారు.


*** మాట నిలబెట్టుకున్నారు**

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా ఏర్పడిన తరువాత జరిగిన చర్చల్లో భాగంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు బీజేపీ అగ్ర నాయకత్వానికి... అమరావతి నిర్మాణానికి సాయం అందించాలి, రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపించింది అనే భావన కలగకుండా మనందరం కలిసి పని చేద్దామన్నారు. దీనికి కేంద్ర నాయకత్వం కూడా సానుకూలంగా స్పందించింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు వార్షిక బడ్జెట్ లో రాష్ట్రానికి మేలు జరిగేలా నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో రాజధాని అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దడంతోపాటు ఈ ప్రాంతానికి పెట్టుబడులు వచ్చి ఉపాధి అవకాశాలు మెరుగయ్యే విధంగా కృషి చేస్తాం. ఎటువంటి స్వార్థం లేకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అంకితభావంతో పని చేస్తామ”న్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ ని కలిసిన జనసేన నేతలు



శతఘ్ని న్యూస్: తిరుపతి జిల్లాకు నూతనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని మంగళవారం జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అన్ని అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ఆకేపాటి సుభాషిణి, సుమన్ బాబు, కిషోర్, సాయి, ఆది, గోపి, సుమంత్, శ్రీనివాసులు, లోకేష్ లు పాల్గొన్నారు.



## వైసిపి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేసిన చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2020, 23 విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరుతూ చిల్లపల్లి శ్రీనివాసరావు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపయోగకరంగా ఐఏఎస్ ఐపీఎస్ కోర్స్ తో పాటు ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి చంద్రబాబు ఎంతో మేలు చేశారని అన్నారు. జగన్ పరిపాలనలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల రియంబర్స్మెంట్ సదుపాయాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020 – 23 కోర్స్ అయిపోయిన విద్యార్థులు సర్టిఫికెట్లు అడిగితే మీకు ఫీజు రియంబర్స్మెంట్ లేదు సర్టిఫికెట్లు పొందాలంటే పూర్తిగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసినట్టు చెప్పారు. పద్మావతి మహిళ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు  చేపట్టినట్లు చెప్పారు. సచివాలయ సిబ్బంది ఉన్నతాధికారులతో ఎన్నోసార్లు కలిసి సమస్య విన్నపించుకున్న ఎవరు పట్టించుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని ఆశతో పవన్ కళ్యాణ్ ని నారా లోకేష్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని ఆశ్రయించినట్లు తెలిపారు. వారి సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని చిల్లపల్లి శ్రీనివాసరావు హామీ ఇవ్వడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 జూలై 2024







## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామంలోని వినాయక గుడి సెంటర్ వద్ద తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంగళవారం ఉదయం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## అధికారులకు వినతిపత్రమిచ్చిన ప్రమీల ఓరుగంటి




శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండల కేంద్రం మర్రిపాడు పంచాయతీ బాలుపల్లిలో జరిగిన గ్రామ సభకు హాజరైన మర్రిపాడు గ్రామ సర్పంచ్ శ్రీమతి భీబిజాన్, మర్రిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ప్రమీల ఓరుగంటి మర్రిపాడు ఎస్సీ కాలనీలో ఆక్రమణకు గురైన స్థలాల గురించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వాటిని స్వాధీనపర్చుకోవాలని సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేసిన మర్రిపాడు మండల జనసేన పార్టీ మండలాధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటి జనసేన నాయకులు దాసరి పాపరాయుడు చిన్నా జనసేన. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్: గురాన అయ్యలు




శతఘ్ని న్యూస్: విజయనగరం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా గొప్పదని, అన్నివర్గాలకూ మేలు చేసేలా ఉందని జనసేన నేత గురాన అయ్యలు ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్లో రూ.15 వేల కోట్లు కేటాయించి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామనే ప్రకటన కూడా శుభపరిణామం అన్నారు. యువత ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు.

## చిన్నారి చాందినికి అండగా హెల్పింగ్ హ్యాండ్స్ అర్గనైజేషన్




శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలంలోని పెద్ద బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన మేనక చాందిని అనే 2సంవత్సరాల చిన్నారి కడుపులో కణితితో బాధపడుతూ వైజాగ్ ఆసుపత్రిలో చేరడం జరిగింది. శస్త్రచికిత్సకు లక్షా యాభై వేలు ఖర్చు అవుతుందని, స్తోమత లేనందువలన దాతల సాయం కోరగా విషయం తెలిసి సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన "హెల్పింగ్ హ్యాండ్స్ అర్గనైజేషన్" సంస్థ మంగళవారం చిన్నారి తాలూకా కుటుంబ సభ్యులకు రూపాయలు 12,000/- ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమలో సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 100వ సేవా ప్రోగ్రామ్ కు గ్రామస్తులు మెచ్చుకున్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం.!




శతఘ్ని న్యూస్: కురుపాం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ నిర్మలంగా ఉందని కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ ఐటీ కో-ఆర్డినేటర్ ఎల్. రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీజీ 3.0 బడ్జెట్ నిరుపేదలు, రైతులు, పారిశ్రామిక రంగం, మహిళాభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల కృషి ఫలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు తదితర వరాలు ఆంధ్ర రాష్ట్రాభి వృద్ధికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ పూర్తిగా తొలగింపు క్యాన్సర్ రోగులకు పూర్తి ఊరటం ఇస్తుందన్నారు. మొబైల్ పరికరాలపై, బంగారం, వెండి ధరలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు వల్ల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. మెడికల్ ఉత్పత్తులపై రేట్లు తగ్గింపు సంతోష దాయకమన్నారు భూముల రిజిస్ట్రీ, రైతుల రిజిస్ట్రీ కార్యక్రమం ఆరు కోట్ల మంది రైతుల భూముల డిజిటలైజేషన్, వ్యవసాయ రంగానికి డిజిటల్ టెక్నాలజీ అనుసంధానం చేయటం, వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ కు ప్రోత్సాహం, కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయి క్లస్టర్ అభివృద్ధి అందుబాటులోకి తేవడం, నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సహాయం చేయటం, వ్యవసాయ పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వటం, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.5 లక్షల కోట్లు కేటాయించడం, నాబార్డ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముద్ర రుణాలు రూ. 10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంపు నిరుద్యోగులకు జీవితాన్ని ఇస్తుందన్నారు. విశాఖ చెన్నై కారిడార్ లో కొప్పర్తికి నిధులు మంజూరు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించడం ఆనందదాయకమన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరాన్ని పూర్తిచేసేలా హామీ ఇవ్వడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను అందుబాటులోకి వచ్చేలా బడ్జెట్లో ప్రభావితం చేసే విధానాలను ప్రకటించడం నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రతిభకు తార్కాణం అన్నారు. 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించడం పారిశ్రామి అభివృద్ధికి ఊతం ఇవ్వడమే అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలపై పన్ను తగ్గింపు ద్వారా పర్యావరణానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ బడ్జెట్ దేశ, రాష్ట్ర ప్రజలకు మేలు కలిగించేదిలా ఉందన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

బుధవారం, 24 జూలై 2024







## ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను కలిసిన అమలాపురం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన పిడుగు హరి ప్రసాద్ ను అమలాపురం జనసేన పార్టీ సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్, మున్సిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను, ఆర్.డి.యస్. ప్రసాద్ తదితరులు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్..!

శతఘ్ని న్యూస్: గుంటూరు, ఐదేళ్ల వైసీపీ పాలన రాష్ట్ర చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని, ఎన్డీయే కూటమి నేతృత్వంలో అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా దూసుకుపోతోందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మంగళవారం కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వరాల జల్లు కురిపించటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు శ్రీనివాసరావుతోటలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అభివృద్ధికై కేంద్రప్రభుత్వం పదిహేను వేల కోట్లు కేటాయించడం ఎంతో ముదావహం అన్నారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం నిర్మాణానికి సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తామని ప్రకటించటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోలవరం పూర్తి అయితే దక్షిణ భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణమ్మగా రాష్ట్రం వినూతికెక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటూ వెనుకబడిన జిల్లాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని అలాగే మౌలిక సదుపాయాల కల్పనకై మూలధన వ్యయం కోసం ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించటంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా కేసులు, జైళ్లు, బెయిలు గురించే చర్చించేవారని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతీక్షణం తపించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందన్నారు. బీజేపీ మహిళా నాయకురాలు శ్రావణ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవాని, పద్మ, సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, సయ్యద్ చాంద్, కరీం, పూసల శ్రీను, కోలా మల్లి, ఫణి, ఇల్లా చిరంజీవి, రఫీ, బాలకృష్ణ, మాదాసు శేఖర్, కుమారస్వామి, రామకృష్ణ, కోటి, గురు తదితరులు పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో వరాలు: జిల్లా కార్యదర్శి అనురాధ



శతఘ్ని న్యూస్: భట్టిప్రోలు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు వరాల జల్లు కురిపించిందని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందేశ్వరిల కృషి ఫలితంగా ఆంధ్రుల కలలు నెరవేరి, రాజధాని అమరావతికి రూ 15 వేల కోట్ల సాయం అందించటమే గాక, అవసరాన్ని బట్టి అదనపు నిధులు కూడా సమకూర్చనున్నట్లు ఆర్థిక మంత్రి పార్లమెంట్లో తెలియపరిచారని ఇది ఆంధ్రుల ఆనందానికి హద్దులు ఉండవని ఆమె పేర్కొన్నారు. పోలవరం త్వరగా పూర్తి చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ సాయం అందిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ఆనందమన్నారు. రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు సమకూర్చటం రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి ఫలితం అన్నారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన తరువాత, మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో ఊపిరి రాష్ట్రానికి పూర్వ వైభవం సాధించే దిశగా ఆంధ్ర పురోగమిస్తుందని,మనకు దేవుళ్ళు ఉన్నారు. మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరిలు ఉన్నారని ఇక అంతా మన రాష్ట్రానికి మంచే జరుగుతుందని అనూరాధ ఆశాభావం వ్యక్తం చేశారు. 20 ఏళ్ల తరువాత కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక కేటాయింపులు జరగటం చంద్రబాబు నాయుడు-అటల్ బిహారీ వాజ్ పాయ్ మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అయిందని అనురాధ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్యాన్ని బలంగా ఉంచుకొని తెలుగోడు కాలర్ ఎగరేసే విధంగా ఉండాలని అనురాధ ఆశాభావం వ్యక్తపరిచారు.

## ఢిల్లీ ధర్నా జగన్ ఆడుతున్న డ్రామా - కిరణ్ రాయల్

శతఘ్ని న్యూస్: తిరుపతి, ఐదేళ్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలను పీడించుకు తిన్న నేటి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తానని పెద్ద డ్రామా ఆడుతున్నారని జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, ఆకేపాటి సుభాషిణీ, సుమన్ రాయల్ లు విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏనాడైనా ఢిల్లీలో జగన్ ధర్నా చేశాడా అంటూ కిరణ్ ప్రశ్నించారు. అక్రమాలు జరిగాయనే మదనపల్లి కలెక్టర్ ఆఫీసులో విలువైన డాక్యుమెంట్ లను కాల్చేశారన్నారు. ప్రత్యేక హోదా మరియు ప్యాకేజ్, స్టీల్ ప్లాంట్, రాజధాని కోసం, మీ సొంత బాబాయి హత్య తదితర ప్రధాన అంశాలపై ఏనాడైనా జగన్ ఢిల్లీలో ధర్నా చేశాడా అంటూ ప్రశ్నించారు. మా కూటమి పాలన వచ్చిందని కక్ష సాధింపులకు పాల్పడడం తమకు తెలియదని తాము రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పనిచేయడమే తెలుసునని వైసిపికి కౌంటర్ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నేతలు కిషోర్, సాయి దేవ్, ఆది, గోపి, శ్రీనివాసులు, సుమంత్, శేషాద్రిలు పాల్గొన్నారు.





## బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సముచితస్థానం: ఫణికుమార్ కొండపల్లి



శతఘ్ని న్యూస్: విజయనగరం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా గొప్పదని, అన్నివర్గాలకూ మేలు చేసేలా ఉందని కాపు హక్కుల పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఫణికుమార్ కొండపల్లి ప్రశంసించారు. మీరు ఆంధ్రప్రదేశ్ మీద పెద్ద మనసుతో రాజధాని లేకుండా ఉన్న రాష్ట్రానికి అమరావతియే రాజధాని అని గుర్తించి రాజధాని నిర్మాణం కొరకు 15,000 వేలకోట్లు నిధులు కేటాయించడం. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తామని చెప్పడం. ముద్ర లోన్ పరిమితి 20లక్షల వరకు పెంచడం. కాన్సర్ రోగులు ఉపయోగించే మందుల రేట్లు తగ్గించడం, ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేరే విధంగా ఎన్నడూ లేని విధంగా 3 కోట్ల ఇళ్ల నిర్మాణం.(రాష్ట్రానికి ఎక్కువగా ఇళ్లు కేటాయింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి) ఇంకా చాలా పథకాలు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ కి ఎక్కువగా నిధులు వచ్చే విధంగా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులకు, రాష్ట్ర ఎంపీలందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. నిధుల కేటాయిపులో కేలక పాత్ర వహించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు


## ప్రతి ఒక్క జనసైనికుడికి, వారి కుటుంబానికి అండగా పార్టీ ఉంటుంది: గాదె





శతఘ్ని న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం పాత గుంటూరుకు చెందిన క్రియాశీలక కార్యకర్త "షేక్ వహీద్" గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. వీరికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటం వలన ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం షేక్ వహీద్ కి 35,000/- రూపాయలు జనసేన పార్టీ అధ్యక్షులు పెద్దలు పవన్ కళ్యాణ్ గాయపడిన వారికి పంపించినటువంటి భీమా చెక్కును మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి పాకనాటి రమాదేవి, ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, శ్రీమతి బిట్రగుంట మల్లిక, నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్ కుమార్, శ్రీమతి షేక్ ఆశ, బొందిలి నాగేంద్ర సింగ్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 24 జూలై 2024




## ఘనంగా బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి




శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆఫీస్ 5 వ ఫేజు వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం. ఎందరో మహోన్నత వ్యక్తుల త్యాగాల ఫలితం. స్వాతంత్ర పోరాటంలో సమిధలుగా మారి ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారు. అటువంటి వారిలో బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ ఒకరు 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అంటే, ఇంకొకరు స్వరాజ్య సాధన కోసం జీవితాన్నే త్యాగం చేశారు అని అన్నారు. బాలగంగాధర్ తిలక్ తన మాటలతో యువతలో స్ఫూర్తిని రగిలించి, స్వరాజ్య సాధన దిశగా సాధారణ ప్రజలను సైతం ముందుకు నడిపించారని అన్నారు. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించి, దాన్ని ఎప్పటికైనా సాధించి తీరుతానంటూ శపథం చేసిన ముందుకు సాగిన మహనీయుల్లో ప్రాతఃస్మరణీయుల్లో మొదటి వారు తిలక్ అని గుర్తు చేశారు.జాతీయవాదిగా, సామాజికవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించి, దేశవ్యాప్తంగా సామాన్యులు సైతం ఆ ఉద్యమంలో పాల్గొనే విధంగా చేయడంలో ఆయన పాత్ర అమోఘమైనది అని అన్నారు. అందుకే ఆయన్ను సంపూర్ణ స్వరాజ్యోద్యమానికి పితామహుడిగా చరిత్రకారులు చెబుతారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, సలాది శంకర్, వేముల మహేష్, పసుపులేటి ప్రసాద్, పులగం సుబ్బు, అంజి, సత్యసాయి, వెంకట్, దొరబాబు శ్రీనివాస్ గోవింద్, సూర్య, గంటా నవీన్, బండారు సత్యనారాయణ, మారుతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, జనసేన పార్టీ నాల్గవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీ 115 డివిజన్ మాజీ ప్రెసిడెంట్ కీర్తి శేషులు హైటెక్ శ్రీనివాస్ ఆఫీస్ కె.పి.హెచ్.బి 2వ ఫేజులో మెండా వెంకట్రావు (దొరబాబు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమమును కూకట్పల్లి జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి దయాకర్, కొల్లా శంకర్ సలాది శంకర్, కలిగినిడి ప్రసాద్, సుంకర సాయి, పుప్పాల అంజి, వర్ధినేని వెంకట్, దాసరి వెంకట్, సుబ్బు, నాగు, బాబీ, అనిల్, మారుతి, ఆవుల రంగబాబు, పులగం సుబ్బు, వెంకటేష్ మరియు కూకట్ పల్లి జనసైనికులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకే జగన్ ఢిల్లీ నాటకం: పెంటేల బాలాజి




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట ప్రజా సమస్యలను పరిష్కరించే వేదిక అసెంబ్లీకి హాజరుకాకుండా వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు కొత్తగా దిల్లీ డ్రామాలు మొదలుపెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీను ప్రజలు ఘోరంగా ఓడించారని, అయినా ఆ పార్టీ నాయకులకు ఇంకనూ సిగ్గు రాలేదని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హత్యాచారాలు ఎక్కువయ్యాయంటూ గగ్గోలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఢిల్లీవీధుల్లోకెళ్లి కొత్త నాటకం ఆడేందుకు మొదలు పెట్టారని ధ్వజమెత్తారు.

★ అసెంబ్లీ వదిలేసి ఢిల్లీలో ధర్నాలా

రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలుంటే వదిలేసి ఢిల్లీ వచ్చి ధర్నా చేస్తానని చెబుతున్న వైఎస్ జగన్ తనపై ఉన్న కేసుల నుంచి తప్పించుకునేందుకు ఈ నాటకాలు ఆడుతున్నారని బాలాజి అన్నారు.రాష్ట్ర సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తే ఆంధ్ర ప్రజలు వింటారని, కానీ జగన్ ఢిల్లీ వచ్చి నాటకాలు ఆడతామంటే విశ్వసించరని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన తప్పులు బయటకు వస్తాయనే భయంతో వాటి నుంచి తప్పించుకోవడానికే జగ న్ ఢిల్లీలో డ్రామాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక విమర్శలు చేయడం, రాష్ట్రపతి పాలన కోరడం దొంగే దొంగా అన్నట్లుందని అన్నారు. రాష్ట్రంలో శాంతభద్రతల సమస్యలు, ప్రజా సమస్యలైనా అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా, తన ఉనికి కాపాడుకోవడానికి డిల్లీలో ధర్నాలంటూ పలాయనం చిత్తగించటం శోచనీయమన్నారు.

## నిర్మలమైన బడ్జెట్ ...! ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కృషి..!



శతఘ్ని న్యూస్: పార్వతీపురం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ నిర్మలంగా ఉందని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పొలిటికల్ మేనేజర్ వంగల దాలి నాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీజీ 3.0 బడ్జెట్ నిరుపేదలు, రైతులు, పారిశ్రామిక రంగం, మహిళాభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల కృషి ఫలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు తదితర వరాలు ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ పూర్తిగా తొలగింపు క్యాన్సర్ రోగులకు పూర్తి ఊరటం ఇస్తుందన్నారు. మొబైల్ పరికరాలపై, బంగారం, వెండి ధరలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు వల్ల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. మెడికల్ ఉత్పత్తులపై రేట్లు తగ్గింపు సంతోష దాయకమన్నారు భూముల రిజిస్ట్రీ, రైతుల రిజిస్ట్రీ కార్యక్రమం ఆరు కోట్ల మంది రైతుల భూముల డిజిటలైజేషన్, వ్యవసాయ రంగానికి డిజిటల్ టెక్నాలజీ అనుసంధానం చేయటం, వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ కు ప్రోత్సాహం, కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయి క్లస్టర్ అభివృద్ధి అందుబాటులోకి తేవడం, నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సహాయం చేయటం, వ్యవసాయ పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వటం, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.5 లక్షల కోట్లు కేటాయించడం, నాబార్డ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముద్ర రుణాలు రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంపు నిరుద్యోగులకు జీవితాన్ని ఇస్తుందన్నారు. విశాఖ చెన్నై కారిడార్ లో కొప్పర్తికి నిధులు మంజూరు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించడం ఆనందదాయకమన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరాన్ని పూర్తిచేసేలా హామీ ఇవ్వడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను అందుబాటులోకి వచ్చేలా బడ్జెట్లో ప్రభావితం చేసే విధానాలను ప్రకటించడం నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రతిభకు తార్కాణం అన్నారు. 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించడం పారిశ్రామి అభివృద్ధికి ఊతం ఇవ్వడమే అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలపై పన్ను తగ్గింపు ద్వారా పర్యావరణానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ బడ్జెట్ దేశ, రాష్ట్ర ప్రజలకు మేలు కలిగించేదిలా ఉందన్నారు.

## మార్కెట్ కమిటీ రేసులో ఆకుల బుజ్జి...!



శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గంలో ద్వితీయ ప్రాధాన్యత పదవి అల్లవరం మార్కెట్ కమిటీ. నియోజకవర్గంలో జనసేనకు దక్కుతుందన్న ప్రచారం ముమ్మరంగా సాగుతుండటంతో ఆశావాహులు పేర్లు పెరుగుతున్నాయి. తాజాగా జనసేన నాయకులు, కూనవరానికి చెందిన ఆకుల బుజ్జి తెర మీదకు వచ్చారు. ఇప్పటికే ఈ పదవి కోసం జనసేన నుంచి రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, ఈదరపల్లికి చెందిన చింతపల్లి చిన్నా, కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన గుర్రం కృష్ణ (జి కె), చిందాడగరువుకు చెందిన మోటూరి వెంకటేశ్వరరావు, జనుపల్లికి చెందిన పోలిశెట్టి చిన్ని, అమలాపురం రూరల్ కు చెందిన మొయిల శివ తదితరులు పోటీ పడుతున్నారు. వీరితో పాటు మరి కొంత మంది ఆశావాహులు నేతలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 జూలై 2024


## అట్టహాసంగా మూడవ రోజు ఒంటిమిట్ట మండలంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్రమంతటా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో మూడవ రోజు ఒంటిమిట్ట మండలంలో ఒంటిమిట్ట సర్కిల్ లో గ్రామస్తులు, జనసేన నాయకులు, జనసైనికుల సమక్షంలో మహిళలు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల నాయకులు ఒంటిమిట్ట సురేష్, కట్టా రాజేష్, జనసేన సీనియర్ కదిరి ప్రసాద్, చెన్నా సాయి, భరత్, గోవిందు, గఫూర్, సాయికుమార్, శివ, ప్రేమ్ కుమార్, సుబ్బరాయుడు, నవీన్, భవాని, సుకుమార్, శివమణి, రాజు, భార్గవ్, నారాయణ మనోహర్ సుబ్బు నందు శీను మళ్లీ రాము, జగన్, సూర్య, పండు, గణేష్, శేఖర్, ప్రభు కుమార్, సౌమిత్ర, పెంచలయ్య మరియు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, పివిఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవినిగడ్డలో ఎస్సీ బాలుర వసతిగృహం పరిశీలన



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక ఉన్న ఎస్సీ బాలుర వసత గృహాన్ని సోమవారం సాయంత్రం పరిశీలించడం జరిగింది. ఈ వసతి గృహమునందు 80 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి అందిస్తున్న సదుపాయాలు మరియు ప్రభుత్వం ఇస్తున్న మెనూ పరిశీలించడం జరిగింది. ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్న ఆహారం సంతృప్తికరంగా ఉన్నది. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా హాస్టల్ నందు పరిసరాలు పరిశీలించడం జరిగింది. గత ప్రభుత్వం ఈ వసతి గృహాలు పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దాదాపుగా బిల్డింగుల యొక్క స్లాబులు పెచ్చులు ఊడే పరిస్థితిలో ఉన్నాయి. అదేవిధంగా విద్యార్థులు ఉపయోగిస్తున్న బాత్రూములు కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాల్ కూడా పరిశీలించడం జరిగింది. డైనింగ్ హాల్లో స్లాబు పెచ్చులు పడటం వల్ల విద్యార్థులు వరండాలలో భోజనాలు చేస్తున్నారు.కనీసం ప్రభుత్వం విద్యార్థుల వసతి గృహాల్లోని డైనింగ్ హాలు కూడా బాగు చేయించకపోవడం చాలా బాధాకరం. ప్రస్తుతం ఈ వసతి గృహమునందు కొన్ని సమస్యలను గుర్తించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు విశ్రాంతి తీసుకునే గదులు కూడా పెంచవలసిన అవసరం ఉందని గుర్తించడం జరిగింది. ఈ హాస్టల్ నందు ఉన్న ప్రధాన సమస్యలను నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆయన స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేద్దామని చెప్పడం జరిగింది. ఏదైతే గత ప్రభుత్వం విద్యార్థుల వసతి గృహాల్లో నిర్లక్ష్యం చేసిన సౌకర్యాలను ఎన్డీఏ ప్రభుత్వం తప్పకుండా పరిష్కారం చేస్తుంది. అదేవిధంగా వసతి గృహాల్లోని విద్యార్థులకు కావలసిన కనీస మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాల్లోనూ మంచి సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. వసతి గృహ అధికారులు కూడా విద్యార్థుల పట్ల మంచి స్నేహభావంతో ఉండటం చాలా సంతోషకరమైన విషయం. అధికారులు కూడా వసతి గృహాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుచున్నామని ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు అన్నారు.

## చిల్లపల్లికి వినతిపత్రమిచ్చిన కొలనుకొండ గ్రామస్థులు

శతఘ్ని న్యూస్: తాడేపల్లి మండలం, కొలనుకొండ బైపాస్ వద్ద బస్ స్టాప్ ను అలాగే కొలనుకొండ రైల్వే స్టేషన్ లో పలు ప్యాసింజర్లు ఆగేవిధంగా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి వారి సమస్యను తీసుకువెళ్ళమని కొలనుకొండ గ్రామస్థులు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుకి వినతిపత్రం అందించడం జరిగింది.




## పచ్చలతాడిపర్రు గ్రామంలో నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు



శతఘ్ని న్యూస్: పొన్నూరు నియోజవర్గం, పచ్చలతాడిపర్రు గ్రామంలో జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ శిఖా బాలు, మండల అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లోకి తీసుకు వెళ్లే బాధ్యతని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అలానే గతంలో పొన్నూరు నియోజకవర్గం 4000 క్రియాశీలక సభ్యత్వాలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 10000 సభ్యత్వాలు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల రామయ్య యాదవ్, వల్లెంశెట్టి శ్రీధర్, మధు లాల్,శివ కోటేశ్వరరావు, వేంపాటి రాజేష్,వేంపాటి గోపికృష్ణ, పసుపులేటి వంశీకృష్ణ మరియు గ్రామ జనసేనకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



## చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం పార్లమెంటు కన్వీనర్ గా తాలాబత్తుల పైడి రాజు




శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర సర్వసభ్య సమావేశం 17/07/2024 నాడు విజయనగరంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం సమితి నియమనిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం రాష్ట్ర, జిల్లా, మండల కమిటీలు రద్దుచేయబడి కొత్త కమిటీలు ఎంపిక చేయబడతాయి. నూతన సభ్యత్వ కార్యక్రమం కూడా జరుగుతుంది. దానిలో భాగంగానే వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు జాగరపు ఈశ్వర ప్రసాద్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు జలపాల గోవిందరావులు ప్రతిపాదన ప్రకారం శ్రీకాకుళం పార్లమెంటు కన్వీనర్ గా తాలాబత్తుల పైడి రాజుని(97015 95801) నియమించడం జరిగింది. గతంలో పైడి రాజు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఎచ్చెర్ల నియోజకవర్గం కన్వీనర్ గా 2020 నుంచి నేటి వరకు కొనసాగారు. ప్రస్తుతం ఆ బాధ్యతను తప్పించి, నూతన బాధ్యతలు అప్పగిస్తూ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘుసత్య సింహా చక్రవర్తి ప్రకటించడం జరిగింది. ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పెద్దలు నాకు అప్పజేప్పిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తానని తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఆక్రమణలను గుర్తించి వాటిని ప్రజా భాగస్వామ్యంతోనే తొలగించే ప్రయత్నం చేస్తామని, తద్వారా ఈ ప్రాంత వ్యవసాయ అభివృద్ధి, పర్యాటక రంగ అభివృద్ధి, మత్స్యకారులకు ఉపాధి, రజకులకు ఉపాధి, పశుపక్షాదులకు ఆహారం అందే విధంగా కృషి చేస్తానని మరియు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నీటి వనరులను కాపాడడానికి నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేసి తెలియజేస్తున్నానని తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 జూలై 2024




## మాతృశ్రీ మోదకొండలమ్మ తల్లి జాతర మహోత్సవం పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం, కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో కొలువై ఉన్న మాతృశ్రీ మోదకొండలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా కనులపండుగా జరిగింది. ఈ జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విసినిగిరి శ్రీనివాసరావు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు జనసేన నాయకులు చందక బాలకృష్ణ జనసేన శంకర్ దీపక్ తదితరులు.

## కాకర వరప్రసాద్ రెడ్డికి మనోధైర్యాన్నిచ్చిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, రాజవొమ్మంగి మండలం, కిర్రాబు పంచాయితీ బొడ్లగొంది గ్రామం తండ్రి లోవరాజు (లేట్) కాకర వరప్రసాద్ రెడ్డి అనే 9 సంవత్సరాల అబ్బాయి రాజానగరం జి.ఎస్.ఎల్ హాస్పటల్ ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ కిడ్నీ ఇన్ఫెక్షన్ సమస్యతో కుర్రవాడు ప్రమాదకరమైన పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నాడు మంగళవారం జనసేన పార్టీ నాయకులు జి.ఎస్.ఎల్ హాస్పిటల్లో అబ్బాయి దగ్గరికి వెళ్లి చూసి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కొణతం శ్రీనివాస్, కుప్పాల జయరాం, పొడుగు సాయి పాల్గొన్నారు.

## వీర మహిళ సీతామహలక్ష్మిని పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, రాజానగరం జి.ఎస్.ఎల్ హాస్పటల్ లో ప్రాణాపాయ స్థితిలో నుండి బయటపడిన అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామ జనసేన పార్టీ వీర మహిళ సీతామహాలక్ష్మి గర్భవతిగా ఉన్న ఎలక్షన్ టైంలో కూటమి తరపున ఇంటింటి ప్రచారంలో తాను సైతం పాల్గొంది. కొన్ని రోజుల క్రితం అస్వస్థకు గురై హాస్పిటల్ లో ఉంటూ ట్రీట్మెంట్ పొందుతూ తన కడుపులో ఉన్న బిడ్డను సైతం కోల్పోవడంజరిగింది. కొణతం శ్రీనివాస్ అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబీ,అ ప్పాజీ, వెంకటేష్ తదితరులు ఆమెను కలవడం జరిగింది.

## మండవ వెంకటరమణరావుకి నివాళులర్పించిన బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: విజయవాడ కానూరులో నరసాపురం ఎంపిడిఓ మండవ వెంకటరమణరావు పార్థివదేవానికి నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పులమాల వేసి నివాళులు అర్పించి అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసారు.

## ట్రెండ్ ఫాలో కాము ట్రెండ్ సెట్ చేస్తాం అంటున్న ఎల్లమ్మ రంగాపూర్..!




శతఘ్ని న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, కార్యకర్త శ్రేయస్సే పార్టీ శ్రేయస్సుగా భావించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన మహా యజ్ఞం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్క నాయకులు, ప్రతి ఒక్క జనసైనికుడు భుజాన వేసుకొని అధినేత ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి అని పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు అల్లే జగదీశ్వర్ అన్నారు. గతంలో నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం, ఎల్లమ్మ రంగాపుర్ గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న జనసైనికులు, నాగరాజు, పవన్ ప్రమాదవశాత్తూ మరణించడం జరిగింది. అయితే పేరుకు మాత్రమే అన్ని పార్టీలు ఎంతో రాజకీయ అనుభవం కలిగి ఉన్నా ఏ పార్టీ వాళ్ళ కుటుంబాలను ఆదుకోలేదు. అయితే క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకున్న సందర్భంగా వారి కుటుంబాలకు, 5లక్షల చొప్పున 2చెక్కులను అంటే దాదాపు ఆ రెండు కుటుంబాలకు 10లక్షల రూపాయలను పార్టీ ద్వారా పవన్ కళ్యాణ్ ఆలోచన ద్వారా వారికి అందజేసామని వారన్నారు. మంగళవారంతో ఎల్లమ్మ రంగాపుర్ గ్రామంలో 150 పై చిలుకు సభ్యత్వాలు నమోదు అయ్యాయి అంటే పార్టీ మిద మా గ్రామ ప్రజలకు ఉన్న నమ్మకం అలాంటిది. 5లక్షల రూపాయలు ఇస్తున్నాం అంటే ఒక కుటుంబానికి అండగా మేమున్నాం, భరోసాగా మేము నిలబడ్డాం అని తెలియజేయటం కోసమే. 70 సంవత్సరాల పై బడ్డ పార్టీలు ఉన్నాయి, కానీ వారి కార్యకర్త కోసం ఎప్పుడు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టలేదు అని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కువ శాతం సభ్యత్వాలు నమోదు అయినా గ్రామంగా ఎల్లమ్మ రంగాపూర్ గుర్తింపు తెచ్చుకున్న శుభసంధర్భంలో మేము ట్రెండ్ ఫాలో కాము, ట్రెండ్ సెట్ చేస్తాం అంటూ గ్రామ జనసైనికులు సంబరాలు చేసుకున్నారు. జనసేన పార్టీ ఒక గొప్ప విజన్ తో కూడుకున్న పార్టీ. అదేవిధంగా 150పై చిలుకు సభ్యత్వాలు నమోదు చేయించి జనసైనికుడు చేర్క నరసింహకి హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు. ఇక్కడితో ఆగిపోకుండా ఒక్క గ్రామంలోనే 500 సభ్యత్వాలు మేము టార్గెట్ గా పని చేస్తున్నామని, త్వరలో గ్రామంలో జనసేన జెండా దిమ్మె ఏర్పాటు చేసి, పార్టీ కోసం ముందునుంచి జెండా మోసి కష్టపడ్డ ప్రతి జనసైనికుడికి, ప్రజలకు సేవ చేయాలి అనే గొప్ప ఆలోచన ఉన్న యువకులకు, వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ టిక్కెట్లు ఇచ్చి పార్టీని పల్లె నుంచి పట్నం స్థాయిలో బలోపేతం చేస్తామని వారు అన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ అవగాహనా కార్యక్రమం

శతఘ్ని న్యూస్: తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కమలాపురం మరియు పూసుగూడెం గ్రామాల్లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వంపై యువతకు అవగాహన కల్పించి యువకులకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు గరికే రాంబాబు ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మండల ఉపాధ్యక్షుడు పొడిచేటి చెన్నారావు మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం కమలాపురం మరియు పూసుగూడెం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 24 జూలై 2024




# శాసన మండలి సభ్యులకు సమాధానం ఇచ్చిన

## గౌ॥ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు



Panchayati Raj

**ప్రశ్న:**

14వ, 15వ ఆర్థికసంఘం
పంచాయతీలకు విడుదల చేసిన దాదాపు

**రూ.9 వేల కోట్ల**

గ్రాంట్లను ప్రభుత్వం దారి మళ్ళించిన
విషయం వాస్తవమేనా?

---

**సమాధానం:**

**వాస్తవమే,**

గత ప్రభుత్వం నిధులను దారి మళ్లించింది,
అంతేకాకుండా కేంద్రం విడుదల చేసిన

**998 కోట్ల గ్రాంట్ నిధులు**

ఇంకా పంచాయతీకి గత రాష్ట్ర ప్రభుత్వం
విడుదల చేయలేదు.



## శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్:

## 9440176789

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 24 జూలై 2024




## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| S.no | district_name | constituency_name | mobile |
|---|---|---|---|
| 1 | Adilabad | Mancheriala | 9948647667 |
| 2 | Adilabad | Mancheriala | 8106287751 |
| 3 | Adilabad | Nirmal | 8465895583 |
| 4 | Adilabad | Nirmal | 9963969297 |
| 5 | Adilabad | Sirpur | 8008486230 |
| 6 | Adilabad | Sirpur | 8074757957 |
| 7 | Adliabad | Adliabad | 9505535285 |
| 8 | Adliabad | Asifabad (ST) | 9701908346 |
| 9 | Adliabad | Boath (ST) | 7671062157 |
| 10 | Hyderabad | Jubilee Hills | 7382676316 |
| 11 | Hyderabad | Jubilee Hills | 9542633336 |
| 12 | Hyderabad | Jubilee Hills | 9392771778 |
| 13 | Hyderabad | Jubilee Hills | 8121067788 |
| 14 | Hyderabad | Khairatabad | 7396560709 |
| 15 | Hyderabad | Sanathnagar | 6303255399 |
| 16 | Hyderabad | Secunderabad | 8919770716 |
| 17 | Karimnagar | Choppadandi (SC) | 9640145284 |
| 18 | Karimnagar | Choppadandi (SC) | 8790093318 |
| 19 | Karimnagar | Dharmapuri | 8374313597 |
| 20 | Karimnagar | Dharmapuri | 8374313597 |
| 21 | Karimnagar | Husnabad | 8142142717 |
| 22 | Karimnagar | Husnabad | 8179040673 |
| 23 | Karimnagar | Huzurabad | 9502457157 |
| 24 | Karimnagar | Huzurabad | 9704646484 |
| 25 | Karimnagar | Huzurabad | 9966773692 |
| 26 | Karimnagar | Jagtial | 9848140666 |
| 27 | Karimnagar | Jagtial | 7674920811 |
| 28 | Karimnagar | Karimnagar | 7793975796 |
| 29 | Karimnagar | Karimnagar | 9000608666 |
| 30 | Karimnagar | Karimnagar | 9614869999 |
| 31 | Karimnagar | Karimnagar | 7793975796 |
| 32 | Karimnagar | Karimnagar | 9666794444 |
| 33 | Karimnagar | Koratla | 9581955316 |
| 34 | Karimnagar | Manakondur (SC) | 9000616205 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 35 | Karimnagar | Manakondur (SC) | 9491324774 |
| 36 | Karimnagar | Manakondur (SC) | 9177536342 |
| 37 | Karimnagar | Peddapalle | 9059134848 |
| 38 | Karimnagar | Peddapalle | 9676416860 |
| 39 | Karimnagar | Ramagundam | 9849247766 |
| 40 | Karimnagar | Ramagundam | 7337035043 |
| 41 | Karimnagar | Sircilla | 9553077086 |
| 42 | Karimnagar | Vemulawada | 9951254581 |
| 43 | Karimnagar | Vemulawada | 9490825494 |
| 44 | Khammam | Aswaraopeta | 9989558558 |
| 45 | Khammam | Aswaraopeta | 6281944188 |
| 46 | Khammam | Aswaraopeta | 7702926047 |
| 47 | Khammam | Aswaraopeta | 7569129690 |
| 48 | Khammam | Khammam | 9603786716 |
| 49 | Khammam | Khammam | 8008403356 |
| 50 | Khammam | Khammam | 9603429450 |
| 51 | Khammam | Khammam | 9177090402 |
| 52 | Khammam | Kothagudem | 7989687607 |
| 53 | Khammam | Kothagudem | 9121565655 |
| 54 | Khammam | Kothagudem | 9030671417 |
| 55 | Khammam | Kothagudem | 8179826213 |
| 56 | Khammam | Kothagudem | 9000449519 |
| 57 | Khammam | Madhira (SC) | 9989678738 |
| 58 | Khammam | Madhira (SC) | 9177345600 |
| 59 | Khammam | Palair | 8712340456 |
| 60 | Khammam | Pinapaka(ST) | 9949405266 |
| 61 | Khammam | Pinapaka(ST) | 9703499020 |
| 62 | Khammam | Pinapaka(ST) | 9133782240 |
| 63 | Khammam | Sathupalle (SC) | 9398329677 |
| 64 | Khammam | Sathupalle (SC) | 9505464171 |
| 65 | Khammam | Sathupalle (SC) | 7569615143 |
| 66 | Khammam | Sathupalle (SC) | 9951929490 |
| 67 | Khammam | Sathupalle (SC) | 8179555674 |
| 68 | Khammam | Sathupalle (SC) | 9886561534 |
| 69 | Khammam | Wyra (ST) | 9603887620 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 70 | Khammam | Wyra (ST) | 7995229674 |
| 71 | Khammam | Wyra (ST) | 8978436337 |
| 72 | Khammam | Yellandu (ST) | 8500424327 |
| 73 | Khammam | Yellandu (ST) | 9014753017 |
| 74 | Mahabubnagar | Achampet | 9505383327 |
| 75 | Mahabubnagar | Achampet | 7993288693 |
| 76 | Mahabubnagar | Achampet | 9618236338 |
| 77 | Mahabubnagar | Alampur | 8099515161 |
| 78 | Mahabubnagar | Alampur | 9542394758 |
| 79 | Mahabubnagar | Devarkadra | 9121449487 |
| 80 | Mahabubnagar | Devarkadra | 8074500659 |
| 81 | Mahabubnagar | Devarkadra | 8142143409 |
| 82 | Mahabubnagar | Devarkadra | 9603121006 |
| 83 | Mahabubnagar | Gadwal | 9885566410 |
| 84 | Mahabubnagar | Gadwal | 9966515552 |
| 85 | Mahabubnagar | Gadwal | 9885566410 |
| 86 | Mahabubnagar | Jadcherla | 9966411805 |
| 87 | Mahabubnagar | Kalwakurthy | 9701508060 |
| 88 | Mahabubnagar | Kollapur | 7306250078 |
| 89 | Mahabubnagar | Kollapur | 7989227866 |
| 90 | Mahabubnagar | Nagarkurnool | 9160650607 |
| 91 | Mahabubnagar | Narayanpet | 8074005159 |
| 92 | Mahabubnagar | Shadnagar | 9701334149 |
| 93 | Mahabubnagar | Shadnagar | 9912581197 |
| 94 | Mahabubnagar | Wanaparthy | 9640252672 |
| 95 | Mahabubnagar | Wanaparthy | 7893008664 |
| 96 | Mahabubnagar | Wanaparthy | 9553349122 |
| 97 | Mahbubnagar | Mahbubnagar | 9573116094 |
| 98 | Mahbubnagar | Makthal | 9849294197 |
| 99 | Mahbubnagar | Makthal | 7674012501 |
| 100 | Medak | Andole (SC) | 8008600967 |
| 101 | Medak | Medak | 9701682408 |
| 102 | Medak | Narayankhed | 6281869530 |
| 103 | Medak | Narsapur | 8185922772 |
| 104 | Medak | Narsapur | 7286860606 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 105 | Medak | Patancheru | 9848997706 |
| 106 | Medak | Patancheru | 9247145360 |
| 107 | Medak | Patancheru | 9948866002 |
| 108 | Medak | Patancheru | 9666625677 |
| 109 | Medak | Patancheru | 7780174571 |
| 110 | Medak | Patancheru | 9505469598 |
| 111 | Medak | Patancheru | 9550900394 |
| 112 | Medak | Sangareddy | 9676666287 |
| 113 | Nalgonda | Alair | 9618528160 |
| 114 | Nalgonda | Bhongir | 9553776182 |
| 115 | Nalgonda | Bhongir | 9912382823 |
| 116 | Nalgonda | Devarakonda | 9705076362 |
| 117 | Nalgonda | Huzurnagar | 9676585233 |
| 118 | Nalgonda | Huzurnagar | 9652119670 |
| 119 | Nalgonda | Huzurnagar | 8977733909 |
| 120 | Nalgonda | Huzurnagar | 9948232017 |
| 121 | Nalgonda | Huzurnagar | 9703046145 |
| 122 | Nalgonda | Huzurnagar | 9966395355 |
| 123 | Nalgonda | Huzurnagar | 9515836884 |
| 124 | Nalgonda | Huzurnagar | 9849671658 |
| 125 | Nalgonda | Huzurnagar | 7036810070 |
| 126 | Nalgonda | Kodad | 9346108455 |
| 127 | Nalgonda | Kodad | 7013740718 |
| 128 | Nalgonda | Kodad | 8333061345 |
| 129 | Nalgonda | Kodad | 7981785781 |
| 130 | Nalgonda | Kodad | 7780576923 |
| 131 | Nalgonda | Kodad | 9642895557 |
| 132 | Nalgonda | Kodad | 8309955600 |
| 133 | Nalgonda | Miryalaguda | 9676071102 |
| 134 | Nalgonda | Miryalaguda | 9030903101 |
| 135 | Nalgonda | Miryalaguda | 9666728000 |
| 136 | Nalgonda | Miryalaguda | 7893307314 |
| 137 | Nalgonda | Munugode | 9177719738 |
| 138 | Nalgonda | Munugode | 9951666470 |
| 139 | Nalgonda | Munugode | 9848242509 |